రెడ్‌క్రాస్ నిరాశ్రయుల వసతిగృహానికి రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రెడ్‌క్రాస్ సొసైటీ వారిచే నడవబడుతున్న నిరాశ్రయుల వసతిగృహానికి (ఫైర్ ఆఫీస్ ఎదురుగా) కె.వెంకట్రావు, ప్రముఖ సైకాలజిస్ట్ మాజీ చీఫ్ సూపరింటెండెంట్, హెచ్‌పిసిఎల్ లక్ష రూపాయలను విరాళంగా రెడ్‌క్రాస్ చైర్మన్ కె. ఆర్.డి.ప్రసాద్ రావు, సెక్రటరీ కె. సత్య కు శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో అందజేశారు. సందర్భంగా కె. వెంకటరావు మాట్లాడుతూ, రెడ్ క్రాస్ వారు సమాజానికి ఎన్నో రకాలుగా వెలకట్టలేని సేవలు అందిస్తున్నారని చెప్తూ.. అందులో భాగంగా నిరాశ్రయుల వసతిగృహానికి గాను లక్ష రూపాయలను రెడ్‌క్రాస్ జిల్లా శాఖ వారికి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ చైర్మన్ కెఆర్‌డి ప్రసాద్‌రావు, సెక్రెటరీ కె సత్యం,దాత వెంకటరావును అభినందించారు. వీరితోపాటు పట్టణ నిరాశ్రయుల భవనం మేనేజర్ త్యాడ రామకృష్ణారావు(బాలు) పాల్గొన్నారు.

తోటపల్లి పాత బ్యారేజ్ కుడి ఎడమ కాల్వల ద్వారా ఖరీఫ్‌కు సాగు నీరు విడుదల

విశాలాంధ్ర-వంగర: తోటపల్లి పాత (ఓల్డ్) బ్యారేజ్ నుంచి ఖరీఫ్ వరి పంటలకు సాగునీటిని కురుపాం ఎంఎల్ఏ తోయిక జగదీ శ్వరి విడుదలచేశారు. శనివారం ఉదయం ఆమె 10 గంటలకు ఆమె తోటపల్లి కుడి, ఎడమ కాల్వలద్వారా సాగు నీరు విడుదలచేసారు. ఎప్పుడా,ఎప్పుడా అని ఎదురు చూసిన కొన్ని మండలాల రైతాంగం నకు ఈ రోజుతో నీటి సమస్య తీర నుందని చెప్పకతప్పదు. శివారు మండలాల కు ఖరీఫ్ సాగుకు నీరు అందించటం కొంత ఆలస్యం కావచ్చును. కుడి ప్రధాన కాల్వ నుంచి విజయనగరం జిల్లా వంగర మండలం, మన్యం పార్వతీ పురం జిల్లా గరుగు బిల్లి బలిజి పేట మండలాల్లో గల సుమారుగా 9 వేల ఎకరాల సాగు పొలాలకు నీరంధించనున్నారు. అంతే కాకుండా ఎడమ ప్రధాన కాల్వ నుండి మన్యంజిల్లా గరుగుబిల్లి, వీరఘట్టం, జియ్యమ్మ వలస, పాలకొండ, శ్రీకాకుళం జిల్లాలోబూర్జ మొత్తం మూడుజిల్లాల్లో గల 40 వేల ఎకరాల సాగు భూములకు నీరందిస్తారు. కొత్త తోట పల్లి ప్రాజెక్టునిర్మాణం కాక ముందు అయితేదీని ద్వారా 64,000 ఎకరాలకు నీరందించే సామర్థ్యం ఉండేది. ఈ రెగ్యులేటర్ స్థానంలో ఆనకట్టను నిర్మిం చిన తరువాతను ఆయకట్టు సాగు భూమి కొంత మేర తగ్గింది. ఈ ఆనకట్టకు 2.51 టిఎంసి ల నీరు నిల్వచేసే సామర్థ్యం ఉందన్నదివిధితమే. ప్రస్తుతం ఆయకట్టు రైతులు ఇటు కాల్వల నుండి ఇంతవరకూ సాగునీరు విడచి పెట్టకపోవటం, అటు వర్షాభావ పరిస్తితులవల్ల ఈ మండలంనకు సంబంధించి సుమారు గా ఐదువేల ఎకరాల ఆయకట్టు పంటపొలాలకు సంబంధించిన రైతుల నారుమల్లు, వరిఎదచేలు ఎండిపోయి ఎర్రభారిన విషయం తెలిసిందే. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్న విషయం విధితమే. ఈ నీరు విడుదల కార్యక్రమంలో తోటపల్లి ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీటీసీ లు కోట భారతి సుమన్ తదితరనాయకులు,టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల సబ్సిడీ స్టాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ-రాజాం: మాజీ మంత్రి టీడీపీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ శనివారం రాజాం బజారులో గల మూర్తి ఎంపోరియం వద్ద రాయితీ విక్రయకేంద్రాన్ని ప్రారంభించారు. స్టాల్స్ వద్ద కందిపప్పు, బియ్యంను పంపిణీ చేశారు. అనంతరం కోండ్రు మీడియాతో మాట్లాడుతూ పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిత్యావసర వస్తువుల ధరల పెరుగు దలను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన కిరాణా సామాగ్రిని సబ్సిడీ ధరలకు సరఫరా చేసేందుకు శ్రీకారంచుట్టారన్నారు. నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను తగ్గించి విక్రయించాలి.బహిరంగ మార్కెట్లో కిలో రూ.181 ఉన్న కందిపప్పు రూ.155, బియ్యం రూ.52.40 ఉంటే రూ.48కీ, స్టీమ్డ్ బియ్యం రూ.55.85 ఉంటే రూ.49 చొప్పున విక్రయి స్తారన్నారు.మిల్లుల వద్ద కూడా సబ్సిడీ సరుకుల విక్రయాలు అందుబాటులో ఉండాలన్నారు.పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా అధికారులు నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు.వ్యవస్థలో మార్పు తీసుకురావాలని మేము చేస్తున్న ప్రయత్నంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే బియ్యం. నిత్యావసర సరుకులు కచ్చితంగా నాణ్యత ప్రమాణాలు అందే విధంగా చర్యలు చేపడుతున్నామన్నాము.ఫుడ్ మాఫియాని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం.దోపిడీకి పాల్పడే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఐ నిరంతరం పోరు

పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ-బొబ్బిలి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిరంతరం పోరుబాట సాగిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. శనివారం పట్టణం కామ్రేడ్ గంటి ప్రసాదం స్మారక భవనంలో సిపిఐ బొబ్బిలి నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జాతీయస్థాయిలో బిజెపి 400 సీట్లు గెలుస్తామని పగల్బాలు పలికిన అతిశయోక్తిగా నిలిచిందని అధికారంలోకి రాకపోయినా ఇండియా కూటమి తమ బలాన్ని పుంజుకొని పార్లమెంట్లో మంచి ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని దేశంలో మోడీ నాయకత్వంలో బిజెపి అనుసరించిన మతోన్మాదచర్యలను, కార్పొరేట్ శక్తులకు దేశంలోని వ్యవస్థలను కారుచౌకగా కట్టబెట్టే విధానాలను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో పెరుగుతున్న ధరలను, మౌలిక సదుపాయాలు కల్పనను, అమరావతి రాజధాని విద్రోహం, ఏపీకి ప్రత్యేక హోదా విభజన హామీల అమలు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టిడిపి విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు. పార్టీ ఏరియా కార్యదర్శి ఖండాపు ప్రసాదరావు. జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. ఎన్ నాగభూషణ్. పార్టీ పట్టణ మండల కార్యదర్శులు మునకాల శ్రీనివాస్. తాడంగి ఎండు దొర. సివిల్ సప్లై హమాలీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముల్లు నరసింహులు. గోపి పలువురు సిపిఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్య పాఠశాల ఆవరణలో వన మహోత్సవం

విశాలాంధ్ర-రాజాం: లక్ష్య పాఠశాల ఆవరణలో వనమహోత్సవ వేడుకలు ఈ రోజున ఘనంగా జరిగాయి. దీనికి ముఖ్యఅతిథిగా ఎంఈవో 1 పి. ప్రవీణ్‌కుమార్, ఎంఈవో 2 వై. దుర్గారావు హాజర య్యారు. డైరెక్టర్ గులిపల్లి జగన్, శేఖర్, కరెస్పాండెంట్ గులిపల్లి వెంకటేష్ టీచర్లు తదితర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్య పాఠశాల ఆవరణంలో స్కూలు పిల్లలతో మొక్కలు నాటించడం జరిగింది అందు లో భాగంగా అమ్మవారి టెంపుల్ నుంచి బొబ్బిలి సెంటర్ వరకు సేవ్‌ద ట్రీ సేవ్‌దిఎర్త్ అనే నినాదంతో సాగుతూ ర్యాలీ ముగిసింది.

జిల్లా ఇంచార్జి కో-ఆర్డినేటర్ గా టీ.ఎమ్ ఫ్లోరెన్స్

విశాలాంధ్ర -వేపాడ: విజయ నగరం, పార్వతీ పురం జిల్లాల జిల్లా కో-ఆర్డినేటర్గా వేపాడ గురుకుల పాఠశాలలో గ్రేడ్-1 ప్రిన్సిపాల్ గా ఉన్న టీ ఎమ్ ఫ్లోరెన్స్ శనివారం పదవి భాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు జిల్లా కో-ఆర్డినేటర్ గా ఉన్న టీ.పద్మజను చిత్తూరుజిల్లా జిల్లా కో-ఆర్డినేటర్ గా నియమించారు. జిల్లా కో-ఆర్డినేటర్ గా భాధ్యతలు తీసుకున్న ఫ్లోరెన్స్ విజయనగరం, పార్వతీపురం జిల్లా ప్రిన్సిపల్ అలాగే జిల్లా కో-ఆర్డినేటర్ కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు. ఈ మేరకు వేపాడ గురుకుల పాఠశాలకి ఇన్చార్జి ప్రిన్సిపల్ గా పీజీటీ సోషల్ గా పనిచేస్తున్న యు.ఉషారాణిని నియమించడం జరిగిందని పాఠశాల సిబ్బంది తెలిపారు.

పల్లెల్లో జోరుగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-తెర్లాం: మండ లంలో శనివారం ఉద్దవోలు పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు బారినపడకుండా కాలవలు పూడికతీత మరియు వాటర్ ట్యాంక్ లు క్లినింగ్ బోరు బావులలో క్లోరినేషన్ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది, సెక్రటరీ, వైస్ సర్పంచ్ మరియు సర్పంచ్ ఆధ్వర్యంలో ముమ్మరముగా పనులు చేస్తున్నారని ఉద్దవోలు సర్పంచ్ ఎచర్ల. సునీత విలేకరితో తెలిపారు.

రోడ్డుప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

మెరుగైన వైద్య చికిత్సకై జిల్లా ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణంలోని విజయనగరం వెళ్తున్న మార్గంలో బజాజ్ షోరూం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బండ రాకేష్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. చీపురుపల్లి ఎస్ఐ కె కిరణ్ కుమార్ నాయుడు వివరాలివి. శనివారం తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బజాజ్ షోరూం ఈ ప్రమాదం సంభవించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారుడు బండ రాకేష్ తన వాహనంపై వెళుతుండగా బజాజ్ షోరూం వద్ద కుక్క అడ్డం రావడం వల్ల తనకు తానుగా పడిపోయినట్లు ఎస్సై వివరించారు. ఈ ప్రమాదంలో గాయాలైన రాకేష్ ను చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రథమ చికిత్స జరిపించి మెరుగైన వైద్యం కోసం విజయనగరం జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కి కిరణ్ కుమార్ నాయుడు తెలిపారు.

వాకర్స్ క్లబ్‌లు క్రమశిక్షణకు, సేవా నిరతికి మారుపేరుగా నిలవాలి



విశాలాంధ్ర విజయనగరం రూరల్ : వాకర్స్ క్లబ్బులు క్రమశిక్షణకు, సేవా నిరతికి మారుపేరుగా నిలవాలని వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ వి. మురళీమోహన్ రావు పేర్కొన్నారు. శనివారం ఆయన పట్టణంలోని ఉడా కాలనీ లో ఉన్న సరోజినీ మహిళ మండలి గ్రంథాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం జరిగిన ఈవినింగ్ వాకర్స్ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ నడక యొక్క ప్రాముఖ్యతను సమాజంలో ప్రతి ఒక్కరికి తెలియజేయాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు, చలివేంద్రాలు వంటి సేవలే కాకుండా ఆయా ప్రాంతాలలో పేద, బడుగు వర్గాల ప్రజల అవసరతను గుర్తించి సేవా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఈవినింగ్ వాకర్స్ క్లబ్ సభ్యులు సమకూర్చిన స్టీలు కంచాలను గంట్యాడ మండలం జగ్గాపురంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం ఆ పాఠశాల ఉపాధ్యాయిని లక్ష్మికి అందజేశారు. వాకర్స్ క్లబ్ అధ్యక్షులు జామి అప్పలసూరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ ఎం.ప్రదీప్ రావు, ఫాస్ట్ గవర్నర్ కొత్తలి ఎర్రి నాయుడు, న్యాయవాది ఫోరెస్ రాజు, ప్రతినిధులు చిరంజీవి రావు, గౌరీశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి చానల్ సర్వీస్ రూల్స్ కల్పించాలి

- సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ అధికారులు వినతి
- ఎమ్మెల్యే కళావెంకటరావు ని కలిసిన గ్రామ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ అధికారులు

విశాలాంధ్ర-చీపురుపల్లి : తమకు పదోన్నతి కల్పిస్తూ ఛానల్ సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని చీపురుపల్లి నియోజకవర్గంలో పనిచేయుచున్న గ్రామ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ అధికారులు ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు వద్ద తమగోడు వినిపించారు. శనివారం చీపురుపల్లి నియోజక వర్గ శాసనసభ్యుడు కిమిడి కళా వెంకట్రావుని తన క్యాంపు కార్యాలయం వద్ద చీపురుపల్లి నియోజకవర్గంలో గల గ్రామ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ అధికారులు కలిసి వినతిపత్రం అందజేశారు. కిమిడి కళా వెంకట్రావు నివాస కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని ఇటీవల చీపురుపల్లి శాసనసభ్యులుగా ఎన్నికైన శుభసందర్భంగా గ్రామ సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ అధికారులు కిమిడికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 2019 అక్టోబర్ 2న ఆంధ్రప్రదేశ్ లో ఏర్పడిన గ్రామ సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న 11 డిపార్ట్మెంట్లు కార్యదర్శులు అందరికీ పదోన్నతి చానెల్ సర్వీస్ రూల్స్ పొందుపరిచారన్నారు. కానీ తమకు అనగా సంక్షేమ విద్యా సహాయ కులకు మాత్రమే ఇప్పటివరకు ఎటువంటి ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయలే దని వారు కళాకు వివరించారు. గ్రాడ్యుయేషన్ అర్హతతో కూడిన పరీక్ష ద్వారా ఎంపిక కాబడినప్పటికీ తమ లో కూడా 90% పైగా పోస్ట్ గ్రాడ్యుయేషన్, బీటెక్, ఎంటెక్, బిఈడీ చేసిన ఉన్నత విద్యావంతులే ఉన్నారన్నారు. సర్వీస్ రీత్యా తాము సాంఘిక సంక్షేమ శాఖలో ఉంచినప్పటికీ సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎస్సీ వెల్ఫేర్, ఎస్టీ వెల్ఫేర్, డిఆర్డిఏ, సెర్ప్, లేబర్ డిపార్ట్మెంట్, విద్యాశాఖ, పంచాయతీ రాజ్ సహా దాదాపు పది శాఖలకు చెందిన వివిధ పథకాల అమలులో క్షేత్రస్థాయి లో లబ్ధిదారులు ఎంపికలో గత ఐదేళ్లుగా క్రియాశీలకంగా పని చేసామంటూ తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేగా కిమిడి కళా వెంకట్రావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళా వెంకటరావు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ అధికారులుకు హామీ ఇచ్చారు.

భీమసింగి పరిశ్రమ స్థానంలో నూతన పరిశ్రమకు ఏర్పాట్లు

అంబేద్కర్ విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీనివాస్

విశాలాంధ్ర-జామి: మండలంలోని లొట్లపల్లి(అలమండ సంత)లో నూతనంగా నిర్మించిన బాబాసాహెబ్ డా. బిఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరయ్యారు. శనివారం గ్రామంలోని ఎస్సికాలనీలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ముందుగా ఈకార్యక్రమానికి హాజరైన మంత్రికి స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అలమండ సంత ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడారు.ఎన్నో ఆశలతో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు. ప్రధానంగా ఐటిఐ. డిప్లొమో విద్యార్థులకు పలు పరిశ్రమలలో ఉపాధికి నావంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. భీమసింగి సహకార చక్కెర కర్మాగారం పరిస్థితిపై ఆరా తీసామన్నారు. ఇక్కడ తయారైన ధరకన్నా తక్కువ ధరకు ఇతర దేశాలనుంచి పంచధార దిగుమతి అవుతోందని వివరించారు. చక్కెర కర్మాగారం పూర్తిగా శిధిలమయిందన్నారు. ఇప్పుడు ప్రారంభించాలన్నా కొత్తగా నిర్మించాల్సి ఉందన్నారు. ఈ పరిశ్రమ స్థానంలో ప్రత్యామ్నా యంగా మరో వేరే వ్యవసా యాదారిత పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. రైతులు చెరుకుకు బదులు ప్రత్యా మ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నావంతు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో లొట్లపల్లి నేతలు శ్రీనురాజు, కడియాల గోపి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సుధారాజు, మండల పార్టీ అధ్యక్షులు పోలిపర్తి స్వామినాయుడు, లగుడు రవికుమార్, సీనియర్ నేతలు బండారు పెదబాబు, వర్రిరమణ,దనియాల పైడిరాజు, కొమ్మినేనిశ్రీను, కొత్తలి సూర్యారావు,ఎన్నింటి అప్పలరాజు, ముకుంద శ్రీను, బండారు జగన్,రాయవరపు శంకర్, బిజెపీ నేత రాయవరపు ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మినీ గోకులాల బిల్లులు తక్షణమే చెల్లించాలి

ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్

విశాలాంధ్ర-వేపాడ: గత టీడీపీ ప్రభుత్వహయాంలో మంజూరై రైతులు నిర్మించు కున్న మినీగోకులాలకు ఆరు సంవత్సరాలు పూర్తి కావస్తున్న బిల్లులు చెల్లించకపోవడం రైతులకు అన్యాయం చేయడమేనని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ ఆవేదన వ్యక్తం చేసారు. గత వైసిపి ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం ఒక్కొక్కరికి రూ.70 నుంచి 80 వేలు మాత్రమే బిల్లులు చెల్లించి మిగిలిన మొత్తం చెల్లించకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా నాడు షెడ్లు నిర్మించండని తెలిపిన టిడిపి ప్రభుత్వం తక్షణమే మినీ గోకులాల బిల్లులు చెల్లించకుంటే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని చల్లా జగన్ హెచ్చరించారు. ఈ మేరకు రైతులతో కలిసి మండలం లోని కొండగంగుబూడిలో మాట్లాడుతూ అప్పులు చేసి గోకులాల షెడ్లు నిర్మించిన రైతులు గగ్గోలు పెడుతున్నారని ఏడాది క్రితం సగం బిల్లులు చెల్లించి అధికారులు ఊరుకున్నారన్నారు.రైతుల ఆందోళన నేపథ్యంలో గతంలో నిర్మించే గోకులాలకు గత నెల 30 లోపు నిర్మించిన షెడ్ల స్థితిని పరిశీలించి బిల్లులు మంజూరు చేయమని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నా కింద స్థాయి అధికారులు మాత్రం గోకులాల బిల్లులు పట్టించు కోలేదన్నారు. అప్పటి పశు వైద్య అధికారులు చెప్పిన విధంగా వారు చెప్పిన బ్రాండ్ వారు చెప్పిన కొలతలతో మెటీరియల్ వాడి షెడ్లు నిర్మించగా 6 పశువుల చెడ్డకి రూ 1.8 లక్షలు, 4 పశువుల చెడ్డకు రూ.1.2 లక్షలు బిల్లు ఇస్తామని రైతులతో చెప్పి షెడ్ల నిర్మించేటట్టు చేశారన్నారు. పశువుల రక్షణ కోసం సొంత పెట్టుబడితో షెడ్లు నిర్మించిన రైతులకు అప్పులు బాధలే మిగిలాయని గోకులాలు నిర్మించిన రైతులు వాపోయారు. కార్యక్రమంలో బాధిత రైతులు అప్పలనాయుడు, ముమ్ములూరి ఈశ్వరరావు గొల్లు చంద్రావు, కిలపర్తి నత్తిబాబు, గొల్లు ఎర్రన్న, రొంగళి రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ ఉద్యోగి శంకరరావుకు ఎమ్మెల్యే బేబినాయన ఘన నివాళులు

విశాలాంధ్ర-బొబ్బిలి/బాడంగి: నియోజకవర్గం బాడింగి మండలం బొత్సవానివలస గ్రామానికి చెందిన గొట్టాపు అప్పలనా యుడు, సావిత్రమ్మ సంతానం గొట్టాపు శంకర్ రావు(41) ఇండియన్ ఆర్మీలో 17 ఏళ్ల వయసులో ఉద్యోగం సాధించారు. ఆయన భార్య కోమలత, కుమార్తె యనిష్క, కుమారుడు జయంతి నాయుడు ఉన్నారు. ఆయన పదవి విరామముకి మరో ఆరు నెలల వ్యవధి లో జరగరాని ఘటన జరిగింది . వివరాలకు వెళ్ళగా ఆయన జమ్ము కాశ్మీర్ లడక్ ప్రాంతంలో ఈఎంఈ యూనిట్లో విధులు నిర్వహిస్తున్నారు. గురువారం విధి నిర్వహణలో గ్యాస్ వెల్డింగ్ సిలిండర్ పేలి మృతిచెందాడు. మృతదేహాన్ని జమ్ము కాశ్మీర్ నుండి ప్రత్యేక విమా నంలో శనివారం విశాఖ ఎయిర్పోర్ట్ కు తీసుకువచ్చారు. విశాఖలో నేవీ అధికారుల సమక్షంలో పెరేడ్ నిర్వ హించి నివాళులర్పించారు. అనం తరం మృతదేహాన్ని స్వగ్రామానికి (బొత్సవానీవలస)కు ప్రత్యేకవా హనంలో తీసుకువెళ్లారు. అశ్రు నయనాలు, వేలాదిమంది నివాళుల నడుమ గొట్టాపు శంకర్రావు అంతిమ యాత్ర సాగింది. రహదారికి ఇరువైపులా వేలాది మంది జనం నడుమ... తుది వీడ్కోలు పలికారు. అంత్యక్రియల కోసం.. కాకినాడ జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు, విజయనగరం జిల్లా సైనిక సంక్షేమ అధికారి కెప్టెన్ సత్య ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ జీ రమేష్ కూడా పాల్గొన్నారు. ఆర్మీ, నేవీ, పోలీసులు, సాయుధ బలగాలు సిబ్బంది గౌరవవందనాలతో నివాళులర్పించారు. అంత్యక్రియలకు ముందు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మం నాయుడు లు పాల్గొని శంకర్రావు పార్థివ దేహంవద్ద పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. ఆ కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత వీర బొబ్బిలి మాజీ సంక్షేమ సంఘ సభ్యులు,ఎంపీపీ లు సర్పంచులు ,గ్రామస్తులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోళ్ళ



విశాలాంధ్ర-వేపాడ: తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శృంగవరపు కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి కుటుంబ సమేతంగా శనివారం దర్శించు కున్నారు. అలాగే ఎమ్మెల్యే లలితకుమారితో పాటు ఆమె భర్త రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ వేద పండితుల ఆశీర్వాదాల నడుమ శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనంలో ఆమెతో పాటు నియోజకవర్గ కొప్పుల వెలమ డైరెక్టర్ లాలం అర్జునరావు, పార్టీ నాయకులు బొబ్బిలి అప్పారావు తదితరులు ఉన్నారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జె.ఎల్ తోష్నివాలా జయంతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వాకర్స్ ఉద్యమకారులు, గొప్ప సంఘసేవకులు,మాజీ వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్, దివంగత జె.ఎల్.తోషినివాలా జయంతి వేడుకలను శ్రీసాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న వాకర్స్ నడకమైదానంలో శనివారం ఉదయం క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ నిర్వహించారు. ముందుగా జె.ఎల్.తోషినివాలా చిత్రపటానికి పూలమాల వేసి క్లబ్ సభ్యులంతా నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ గౌరవ అధ్యక్షులు ఆరికతోట తిరుపతి రావు మాట్లాడుతూ జె.ఎల్. తోషినివాలా గారు గొప్ప వాకర్స్ ఉద్యమకారులని,ఉత్తరాంధ్రలో వాకర్స్ క్లబ్ లు పెరగటానికి ప్రముఖ పాత్ర పోషించారని, వాకర్స్ క్లబ్బులకు మరియు వాకర్స్ అందరికీ జె.ఎల్. తోషినివాలా ఆదర్శప్రాయులని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఐ.వి.ప్రసాదరావు,క్లబ్ కోశాధికారి ఆర్.సి.హెచ్.అప్పలనాయుడు,జాలీ వాకర్ కిలారి గోవింద్,క్లబ్ పెద్దలు, సభ్యులు బి.నరసింహమూర్తి,వల్లూరి శ్రీనివాసరావు,సి.హెచ్. రమణ,కనపాక నాగరాజు,జి. సూర్యప్రకాశరావు,త్యాడ ప్రసాద్ పట్నాయక్, టి.రమణ తదితరులు పాల్గున్నారు.

నేటి నుంచి పశుగ్రాస వారోత్సవాలు

పశు వైద్యాధికారి గాయత్రీ దేవి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ఈనెల 13 నుంచి ఆశుగ్రాస వారోత్సవాలు నిర్వహి స్తున్నట్టు పశువైద్యాధికారి కోరాడ గాయత్రీదేవి తెలిపారు శనివారం కాసాపేట గ్రామంలో పశుగ్రాస పెంపకంపై ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. పశుగ్రాసాన్ని పాడి పశువులకు మేపడం ద్వారా కలిగే లాభాలు గురించి వివరించారు. చాప్ కట్టర్ ని ఉపయోగించి పశుగ్రాసాన్ని ముక్కలు చేసి పశు వులకు మేపడం ద్వారా పశుగ్రాసం వ్యర్థం అవడానికి ఆస్కారం ఉండదని అన్నారు. కాయ జాతి రకాలైన అలసంద, లూసర్న్, జనుము, పిల్లి పెసర వంటి పశు గ్రాసాన్ని పెంచడం వలన భూమి సారవంతం అవుతుందని అని తెలిపారు ప్రభుత్వం వారు రాయితీ ద్వారా అందించే గడ్డి విత్తనాలు, చాప కట్టర్లను తీసుకుని ఉపయోగించుకోవాలని తెలిపారు. పశువులకు ఉచిత పశు వైద్య శిబిరము నిర్వహించిన సందర్భంగా గర్భకోసవ్యాధుల చికిత్స, 75% రాయితీతో కూడిన జొన్నరకం గడ్డి విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయకులు కాసాపేట ఏ హెచ్ ఏ నర్సింగరావు, మర్లపల్లి ఏ హెచ్ ఏ కిరణ్, కితన్నపేట ఏ హెచ్ ఏ రఘు, రంగరాయపురం ఏ హెచ్ ఏ రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పై పడే చెట్లను తొలగించండి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో రామభద్రపురం టూ రాజాం జాతీయ రహదారిపై వర్షం పడేటప్పుడు గాలులు వేసి రోడ్డు పై విరిగిపడే చెట్లను ఆర్ ఎమ్ బి అధికారులు తొలగించడంలో అలసత్వం వహిస్తున్నారు. నిరంతరం జాతీయ రహదారిపై వాహనాలు రాత్రి, పగలు ప్రయానించేటప్పుడే ఇటువంటి పడి ఉన్న చెట్లును తొలగించకపోవడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కదా, కాపాడవలసిన భాధ్యత ఆర్ ఎమ్ బి అధికారుల పై లేదా, ఇన్ని రోజులు అయినా చెట్లు తొలగింకచకుండా ఇలా ఉంచదంవల్ల యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు కోల్పోతే అయ్యో పాపం అంటే సుఖం ఏముంది, ఇప్పటికి అయినా తొలగించండి బాబోయ్ అని ప్రయానికులు అంటున్నారు.

ఘనంగా ముగిసిన పశుగ్రాస వారోత్సవాలు

విశాలాంధ్ర-భోగాపురం: పశుగ్రాస వారోత్సవాలు భోగాపురం ఏరియా పశు వైద్యశాలలో ఘనంగా నిర్వహిం చారు. జూలై 7 నుంచి 14 వరకు జరిగిన వారోత్సవాల్లో భాగంగా బహువార్షిక పశుగ్రాసాల సాగులో మెళకువలను రైతులకు వివరించారు. జొన్న రకానికి చెందిన పశుగ్రాస విత్తనాలను 75% సబ్సిడీతో రైతులకు అందజేశారు.ఐదు కేజీల పశుగ్రాసాల కిట్ సబ్సిడీ పోగా115 రూపాయలకే రైతులకు అందజేశారు. మండలంలోని రైతు సేవ కేంద్రాలు ద్వారా 100 కేజీల కిట్లను పంపిణీ చేశారు. వీటితోపాటు చిక్కుడు జాతుల పశుగ్రాసాలు సాగు, సామూహిక పచ్చ గడ్డి సరఫరా చేసే విధానాలు, కొత్త గడ్డి జాతులు అయిన తైవాన్ నేపియర్, రెడ్ నేపియర్ ఎకరానికి 400 టన్నుల గ్రాసాన్ని ఉత్పత్తి చేసే రకాలు గురించి రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ ఉమాశంకర్ మహాపాత్రో, పాసు వైద్య సహాయకులు సంచిన.పద్మ,దాసరి చాందిని, రైతులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జిల్లా అందత్వ నివారణ సంస్థ విజయనగరం వారి సౌజన్యంతో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత కంటి మెగా వైద్యశిబిరం నిర్వహించబడునని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు జరుపబడును, ఈ సమస్యలు ఉన్నవారు ఎవరైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రకటన

తే **1-7-24** దిన నేను రాజాం లచ్చియ్యపేట మా ఇంటి వద్ద నుండి రాజాం మెయిన్‌రోడ్‌లో గల జిరాక్స్ సెంటర్ కి జిరాక్సులు తీయుంచుకొనుటకు వెళ్లగా నాయొక్క బ్యాగ్‌లో వున్న నా పాసుపోర్టు, మరియు పదవ తరగతి మార్క్స్ షీట్ మరియు మరికొన్ని పేపర్లు నేను బండిమీద జిరాక్స్ సెంటర్ కి వెళ్ళేలోపు మార్గమధ్యలో పోయినవి. నాయొక్క పాసుపోర్టు నెంబర్ **B3208775** మరియు మార్క్స్ షీట్ నెంబర్ **0084798.** పైన తెలిపిన వివరాలు మీకు ఎవరికి దొరికితే వాటిని మీ దగ్గరలో వున్న పోలీసుస్టేషన్ లేదా ఈ క్రింద అడ్రస్ కి తెలియ పరచగలరని విజ్ఞప్తి చేస్తున్నాను.

Vempadapu Siva prasad rao
S/o V.Neelakanteswara rao
H.No. 15-101, Lachayyapeta,
Rajam Vizianagaram (Dist.)Andhrapradesh,
Ph: **6305234889, 7032519844**

వీర జవాన్ శంకరరావు పార్థీవ దేహానికి సైనిక లాంఛనాలతో వీడ్కోలు

విశాలాంధ్ర-బాడంగి : లడఖ్ లో సైనికుడిగా పనిచేస్తూ ప్రమాద వశాత్తూ మరణించిన వీరజవాన్ గొట్టాపు శంకర్రావు పార్థీవ దేహానికి, ఆయన స్వగ్రామం బొత్సవానివలసలో శనివారం సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎంఎల్ఏ ఆర్వీ ఎస్ కె కె రంగారావు, జిల్లా సైనిక సంక్షేమాధికారి కెప్టెన్ సత్య ప్రసాద్, డిఎస్పీ శ్రీనివాసరావు, నేవి, ఆర్మీ అధికారులు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

భారీ వర్షంతో వీధులు జలమయం

ఆనందంలో సాగు రైతులు

విశాలాంధ్ర-వంగర: మండలంలో శనివారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. భారీ వర్షంతో గ్రామాలుజలమ యమయ్యాయి. రైతులు కొన్ని గ్రామాల్లో ప్రజలు దమ్ములకు సిద్ధ మౌతున్నారు. గ్రామాల్లోరహదారులు, వీధికాలు వల్లో నీరు ఉప్పొంగి కాల్వల మీదుగా, రోడ్ల మీద నుండి ప్రవహించింది. మరోవైపు పంట పొలాలు నీటితో నిండాయి. రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు వర్షంతో ప్రయాణికులు, విద్యార్థులు, కూరగాయల వ్యాపారాలు ఇబ్బందులు పడ్డారు.భారీ వర్షం కురవటం తోపొలం పనులు జోరందుకో నున్నాయి. కొన్ని గ్రామాల్లో వారినారుమల్లు కు ఎంతో ఉపయోగంగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్నిచోట్ల జూన్‌లో విత్తనాలు చల్లడంతో వరినారు అందుకొచ్చింది. దమ్ములు దుక్కి లు ప్రారంభం కానున్నాయి.మరికొన్ని గ్రామాల్లో నారుమడులకు ఎంతో అవసరమైన భారీ వర్షం కురిసింది.

నేడు మడ్డువలస ప్రాజెక్టునుంచి ఖరీఫ్ సాగు నీరు విడుదల

విశాలాంధ్ర-వంగర : ఆదివారం మడ్డువలస నుండి ఖరీఫ్ పంటకు సాగునీటి విడుదల చేయనున్నట్లు అసిస్టెంట్ ఇంజనీరు నితిన్ తెలిపారు.ఆదివారం నాడు ఉదయం కుడి,ఎడమ కాల్వల నుండిసాగు నీటినిసరఫరా చేయనున్నారు. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఆరు మండలాల్లో గల 30777 వేల ఎకరాలఆయకట్టు పంట పొలాలకు సాగునీరుఅ ందించటం జరుగుతుందన్నారు. స్టేజ్ 1కిందను 24874ఎకరాలకు,స్టేజ్ టు ద్వారా ఒక్కలావేరు మండలపరిధిలో గల గ్రామాలకు 5200 ఎకరాల సాగు భూములకు సాగునీర ందించనున్నారు.స్టేజ్-1 ద్వారా ఐదు మండలాల్లో 24877 ఎకరాలు పంటపొలాలకు సాగునీరు అందించనున్నారు. ఎడమ.ప్రధాన కాల్వ నుంచి వంగర మండలం నకు సంబంధించిన గ్రామాలలో 996 ఎకరాలకు, రేగిడి ఆమదాలవలస మండలం నకు సంబంధించిన వివిధ గ్రామాలలో 6777 ఎకరాలు పంటపొలాలకు సాగునీరు అందించేం దుకు చర్యలు తీసుకోనున్నారు. సంతకవిటి మండ లంలో గల గ్రామాలకు చెందిన వివిధ గ్రామాల్లో గల 10976ఎకరాలకు,జి. సిగడాం మండలంలో గల 6029 ఎకరాల సాగు భూమికి, అదేవిదంగా పొందూరు మండలంలో గల 99ఎకరాలు భూమికి ఖరీఫ్ సాగుకు మడ్డు వలస జలాశయ పథకం నుండి నీరు విడుదల చేయనున్నారు. ఆదివారం నాడు కుడి, ఎడమ కాల్వలనుంచి 110 క్యూసె క్కులు నీరు ప్రారంభంలో విడిచిపెట్టి, జరుగు తుందన్నారు. మడ్డువలస కుడి ప్రధాన కాల్వ నుండి 100 క్యూ సెక్కుల నీరు, ఎడమ ప్రధాన కాల్వ నుంచి 10 క్యూసెక్కుల నీటినివిడుదల చేయను న్నారు. అంచెలంచెలుగా కాల్వల ద్వారా ఖరీఫ్ వంట పొలాలకుఅధికంగా సాగునీరువిడుదల చేయనున్నట్లు ఇంజనీర్లు చెప్పారు.

ప్రతి విద్యార్థి నైతిక విలువలు పెంపొందించుకోవాలి

ఆశయ రూరల్ లైబ్రరీ అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి జి.అగ్రహారం పరిధిలో వున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాల యం ఆవరణలో ఆశయ యూత్ అసోషియేషన్ ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో నడుపుతున్న సంచార గ్రంథాలయం విద్యార్థులు చెంతకు పుస్తక పఠనం పై అవగాహన సదస్సు ఏర్పాటుచేసారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుస్తక పఠనం అలవర్చుకోవాలని తద్వారా నైతిక విలువ కథలు పుస్తకాలు చదవాలని, ఆధ్యాత్మిక పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, పుస్తకాలు చదవడం వల్ల భాషపై పరిజ్ఞానం సృజనాత్మక పెరుగుతుంది. జీవితాన్ని మార్చ గలిగే శక్తి పుస్తకాలకు ఉంది, అని మనచుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి, ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి పుస్తకాలు సంచార గ్రంథాలయం ద్వారా పుస్తకాలు పై అవ గాహన కల్పిస్తున్నామని అన్నారు. అనంతరం విద్యార్థులకు అందజేశారు. ఒక నెల రోజులు తరువాత వాటిపై పోటీ పరీక్ష వుంటుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళంగా అందించిన దాత

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప ఆలయం నిర్మాణం నిమిత్తం రాజాం మండలం బొద్దాం గ్రామంనకు చెందిన మణికంఠ పేపర్ ఇండస్ట్రీస్ యాజమాన్యం వెల్లాంపాటి చిట్టీ మహేష్, హరిత కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు అప్పికొండ అధిబాబు, ఎస్ విజి శ్రీనివాసరావు, గంట్యాడ విష్ణుమూర్తి, దాసరి రవిశంకర్,దిలీప్ కుమార్ ధనుక, గురుస్వామి గుడ్ల శ్రీనివాసరావు,ఒమ్మి రమేష్,గొల్ల స్వామి లకు, లక్ష రూపాయల నగదును వారి చేతుల మీదుగా విరాళంగా ఇచ్చారు.

పిల్లల హృదయాలలో మంచిని మానవత్వాన్ని పెంపొందించండి : శివరామకృష్ణ

విశాలాంధ్ర-రాజాం: నేటి సమాజం లో జరుగుతున్న అతి భయంకర సంఘటనలకి మూల కారణం, బాల్యం నుండి టీవీ మొబైల్ తదితర ప్రసార మాధ్యమాల ద్వారా చెడుని విపరీతం గా చూస్తుండడమే. 10 ఏళ్ల వయస్సు కూడా నిండకుండానే కామం, జూదం, మద్యం, మత్తు పదార్థాలకు బానిసలై దొంగతనాలు చేస్తూ, అత్యంత దుర్మార్గాలకు పాల్పడుతున్న సంఘటనలు ప్రతిరోజూ చూస్తూ ఉన్నాం కదా, ఇక భవిష్యత్తు ఎంత భయంకరంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించు కోవాలని, దయచేసి తల్లిదండ్రులు గురువులు పెద్దలు బాధ్యతగా పిల్లలకు బాల్యం నుండి మంచి మాటలు చెప్తూ మహాత్ముల జీవితా లను తెలియచేస్తూ నీతిగా బ్రతికేటట్టు తీర్చిదిద్దమని, అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ అభ్యర్థించారు.

దోమల నిర్మూళనకు జగన్నాధవలసలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-తెర్లాం: మండలం సీజనల్ వ్యాధులు నివారణ దృష్ట్యా ఈ చర్యలలో భాగంగా జగన్నాధ వలస గ్రామంలో మూడు రోజుల నుండి కాలువలో పూడికలు తీత మరియు కాలువలలో దోమల మందు పిచికారిచేసి. రక్షితమంచినీటి ట్యాంకులలో క్లోరినేషన్ చేయడమైనది. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో పనులు జరిగితున్నాయి అని శనివారం కలిసిన విలేకర్ తో సర్పంచ్ ప్రతినిధి గోందాల వెంకట్రావు తెలిపారు.

మండల ప్రజా పరిషత్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ఎంపీడీవో శ్వేత

విశాలాంధ్ర-చీపురుపల్లి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) ను ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో డి శ్వేతా తెలిపారు. ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు సమర్పించవచ్చని మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి శ్వేత అన్నారు. చీపురుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రభుత్వం మారినా - నిద్ర వీడని వైద్యాధికారులు..

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి నెలరోజులు దాటినప్పటికీ వేపాడ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై మాజీ సీఎం వైయస్ జగన్ ఫోటోలు ఆసుపత్రికి వైద్య నిమిత్తం వచ్చే రోగులకు దర్శనం ఇవ్వడంతో ఆశ్చర్యానికి గురవుతున్నారు. దీంతో వైద్యాధికారులు ఇంకా నిద్ర నిద్రమత్తు నుండి తేరుకోలేదని విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే వేపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు, సి హెచ్ఓ, పలువురు వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ, ప్రభుత్వం మారి పాలన సాగిస్తున్న ఇంకా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని వారి అపోహ లేదా, ఏ ప్రభుత్వం వచ్చిన మాకేంటని, నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడమో తెలియదు కానీ వారి తీరుపై మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా వీరికి తెలుగుదేశం ప్రభుత్వంపై ఏమాత్రం గౌరవం లేకపోవడమేనని అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పి హెచ్ సి వైద్యాధికారులు నిద్రమత్తు వీడి బాధ్యతలు గుర్తెరిగి ప్రస్తుత అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలతో పాటు ఆరోగ్య శాఖ మంత్రి ఫోటోలను పిహెచ్సిలో ఏర్పాటు చేయాలని లేకుంటే ఈ విషయం చాలా ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు.

క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

జనసేన నాయకులు గురాన అయ్యాలు

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: జూలై 18 నుండి 28 వరకు జనసేన పార్టీ చేపట్టబోయే నాల్గవ విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ నాయకులు గురాన అయ్యాలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమంలో జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉద్యమంలా పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదును చేపట్టాలన్నారు. పార్టీ జనాల్లోకి వెళ్లాలంటే క్రియాశీలక సభ్యులదే కీలకపాత్ర అన్నారు. కేవలం 500 రూపాయలు రుసుముతో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నవారికి ప్రమాదంలో మరణిస్తే 5 లక్షల రూపాయల ప్రమాద భీమా, ప్రమాదంలో గాయపడిన వారికి 50 వేల రూపాయల మెడికల్ ఖర్చులు అందించే ఏకైక పార్టీ జనసేన పార్టీ అని ఆయన తెలిపారు. ఈ సదుపాయం వల్ల ప్రతి జనసేన నాయకుడు, కార్యకర్త కుటుంబానికి భరోసాగా ఉంటుందనే ఉద్దేశంతోనే పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో సభ్యత్వం నమోదు చేసుకున్న వారు కూడా రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

విజయగణపతికి పంచామృతాభిషేకాలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారా యణంలో శనివారం ఉదయం విజయ గణపతి కి ప్రత్యేక పూజలు చేసారు. దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీహర్షల ఆధ్వర్యంలో హస్తా నక్షత్రాన్ని పురస్కరించుకుని విజయ గణపతికి స్నపనము, పంచామృ తాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు చేసారు. ఈ ఉత్సవంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయ ణం శ్రీనివాస్, నీరజవల్లి దంపతులు, శ్రీనివాసరాజు, ఎన్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.

సిరిపురంలో వనమహోత్సవం

విశాలాంధ్ర-రాజాం/సంతకవిటి: సంత కవిటి మండలంలోని సిరిపురం గ్రామం లోని తామర చెరువు గట్టుపైన, స్వర్గధామం వద్ద, పాఠశాలల వద్ద శనివారం వన మహో త్సవ కార్యక్రమం పెద్దఎత్తున నిర్వ హించారు. గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి మొయ్య నారాయణప్పుడు మాస్టారు, రైల్వే ఉన్నతోద్యోగి అక్కలపోతు శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామం లోని యువత, ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని, మొక్కలు నాటి, నీరు పోసారు. ఒక ప్రముఖ ఛానల్ విజయనగరం జిల్లా ప్రతినిధి,గా ఉన్న బూరాడ శ్రీనివాసరావు అటవీ శాఖ వారి సౌజన్యంతో ఒక వేను నింపుగా వేప, చింత, ఇతర పండ్ల మొక్కలు గ్రామానికి పంపించారు. గ్రామస్తులంతా ముఖ్యంగా అభ్యుదయ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయ వంతం చేసారు. ఇప్పటికే, అక్కలపోతు శ్రీరాములు ఆధ్వర్యంలోయువత తామర చెరువుగట్టు పొడవునా మొక్కలు నాటి, సంరక్షిస్తుండడం, సిమెంట్ బెంచీలు నిర్మాణం జరిగాయి. ఉదయం, సాయంత్రం కిలోమీటర్ దూరం పైగా ఉన్న చెరువు గట్టు పై నడిచేవారికి ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తున్నది. చెరువు నిండుగా ఉన్నపుడు ఎంతో రమనీయంగా ఉండే పరిసరాలను టూరిజం శాఖ అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది.

వర్షంతో రైతులు ఆనందం

విశాలాంధ్ర -నందిగాం: మండలంలోని పలు గ్రామాల్లోని శనివారం భారీ వర్షం పడి గంటలపాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడం వలన వీధులన్నీ జలమయం అయ్యాయి. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండి ఆకాశంలో ఒక్కసారి మేఘావృతమై వర్షం కురిసింది. ఈ వర్షం ఖరీఫ్ లో వరి పంటను సాగు చేసే రైతులకు చాలా ప్రయోజనం ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

విశాలాంధ్ర-చీపురుపల్లి : పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పిఆర్‌టియు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కార నిమిత్తమై విజయవాడలో పిఆర్‌టియు కార్యవర్గ సమావేశం నిర్వహించింది. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడుతో పాటు పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్, రవీంద్రనాయుడు లు పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి సర్వీస్ రూల్స్ ఫైల్స్ వేగవంతం చేయాలన్నారు. తల్లికి వందనం పథకం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాత్రమే వర్తింపజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఇంగ్లీష్ మీడియం కొనసాగిం చాలన్నారు. పెండింగ్లో ఉన్న పాఠశాల అభి వృద్ధి నిధులను వెం టనే విడుదల చేయాలని అన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పాఠశాల మెర్జ్ ఉప సంహరించాలన్నారు. ఉపాధ్యాయులకు వెనక్కి తీసుకోవాలన్నా నిర్ణయాన్ని ఉపసంహరిం చుకోవాలన్నారు. విజయవాడలో జరిగిన పిఆర్టియు సమావేశంలో జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడు వలిరెడ్డి రవీందర్ నాయుడు పలు ఉపాధ్యాయ సమస్యలపై ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రావాడ రాంబాబు, రావాడ. ఆల్తి రాంబాబు రాష్ట్ర నాయకులు శంకర్ నాయుడు, దిలీప్, గణపతి, చిట్టి రామునాయుడు, పరశురామ్ పాల్గొన్నారు.

సమస్యలతో శతమతమవుతున్న మోదుగువలస ఎంపీపీ స్కూల్

ఐదుగురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో చీకటి పేట గ్రామపంచాయతీ మధుర గ్రామం శివార గ్రామం మోదుగవలస గ్రామం ఎంపీపీ స్కూల్ సమస్యలతో సతమత మవుతోంది. ఐదుగురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు. శిథిలావస్థలో ఉన్న ఎంపీపీ స్కూల్. ప్రక్కనే చిన్న రేకుల షెడ్డు, ఆ షెడ్డులోనే ఈ ఐదుగురికి ఉపాధ్యాయుడు పాఠాలు బోధిస్తుంటాడు. అయితే వర్షం పడిందంటే ఈ షెడ్డు కారిపోతుంది. దానివల్ల ఫ్యానులు కాలిపోయాయని, మరలా దానిని బాగు చేయిస్తున్నామని ఉపాధ్యాయచుడు తెలిపారు. ఇటీవల ఎన్నికల ముందు ఈ గ్రామానికి ప్రతిరోజు అధికారులు వచ్చేవారు. ఇక్కడ దుస్థితి చూసి వెళ్లేవారు, కానీ చర్యలు శూన్యం. ఇక్కడ భవనం శిథిలావస్థలో ఉన్నందున అధికారులు సాధారణ ఎన్నికలలో పోలింగ్ స్టేషను కాగా ఎంపీ యూపీ స్కూల్ కు వెళ్లి ఓట్లు వేసిన దుస్థితి గ్రామస్తులకు వచ్చింది. పెద్ద వర్షాలు వస్తే ఈ స్కూలు పరిస్థితి ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనచెందుతున్నారు.

కొండలావేరు పంచాయతీలో జోరుగా పారిశుధ్య పనులు

గ్రామ కార్యదర్శి పర్యవేక్షణలో జరుగుతున్న పనులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరకముడిదాం మండలం కొండలావేరు, బాడాం గ్రామాల్లో శనివారం నాడు పారిశుధ్యం పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం వాతావరణంలో మార్పులు కారణంతో పాటు వర్షాలు అడపా దడపా కురవటంతో సీజనల్ వ్యాదులు వ్యాపించకుండా ముందు జాగ్రత్తగా గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ ను అన్ని వీదుల్లోను, కాలువల్లోను పారిశుధ్యం కార్మికులు చేత జల్లిస్తున్నారు. అలాగే దోమలు తీవ్రంగా వున్న దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండేందుకు దోమలు మందును ఫాగింగ్ (పిచికారి) చేస్తున్నారు. ఈ పారిశుధ్యం పనులు గ్రామ కార్యదర్శి సంగమేశ్వర రావు పర్యవేక్షణలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో కొండలావేరు పంచాయతీ మాజీ సర్పంచ్ బంగారునాయుడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యారంగంలో జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేయాలి

డీఈవో ప్రేమ్ కుమార్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా విద్యా శాఖ కార్యాలయం ఆవరణలో విద్యా శాఖ ఉద్యోగుల సంఘం కాల పరిమితి పూర్తి అయిన సందర్భంగా నూతన కార్యవర్గ ఏర్పాటు గూర్చి ఉద్యోగులు తో కార్యాలయ పర్యవేక్షకులు బిబి భాస్కర రావు, పి.మన్మధ రావు, యస్. సాంబ శివ రావు, కమల కుమారి, ఎమ్ .ఎస్.ఎన్. మూర్తి, మధుసూధన రావు లు చర్చి%శీ%చుట జరి గింది. ఈ సమావేశంలో పశ్చిమగోదావరి జిల్లా ఏడిగా డైట్ ప్రిన్సిపల్ భీమవరం డిఈఓ తో పాటు విద్యా శాఖలో వివిధ హెూదాల్లో పని చేసి పదవి విరమణ పొందిన ఆర్. వి. రమణ కీ ప్రస్తుత జిల్లా విద్యా శాఖ అధికారి గా పనిచేయుచున్న ఎన్. ప్రేమ కుమార్, విద్య శాఖ తరుపున సన్మానం చేయుట జరిగినది. ఈ సందర్భంగా డిఇఓ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ విద్యాశాఖలో ఎన్నో ఉన్నత ఫలితాలు సాధించిన ఆర్ వి రమణకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. విద్యారంగంలో రాష్ట్రంలో జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏడి లు బి. గౌరీశంకరావు, టి . వి. శ్రీ నివాసరావు, డీఈవో ఆఫీస్, సమగ్ర శిక్ష సిబ్బంది యావన్మంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే కడుబండి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వేపాడ: శృంగవరపుకోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తవలస మండ లంలోని అర్ధన పాలెం గ్రామ సమీపంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ జన్మదిన వేడుకలలో వేపాడ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు కలిగి ఉండాలంటూ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముమ్మూలూరి జగ్గయ్య బాబు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, మండల జెసిఎస్ కన్వీనర్ బోజంకి శ్రీనివాసరావు, మండల యువజన అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాసరావు, సర్పంచులు మురిపిండి గంగరాజు, బోజంకి రాము నాయుడు, చెలుబోని మునలి నాయుడు, గొంప వేమన రాము, ఎంపీటీసీలు ఆకుల సత్యనారాయణ, రాయవరపు రాజీవ్, నాయకులు దుల్ల మహేష్, నాగిరెడ్డి జగన్, ముదారపు ఈశ్వరరావు,రొంగలి రామకృష్ణ,ఎన్ వెంకటరమణ, కోటంశెట్టి గణపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

జంగిల్ క్లియరెన్స్ చేస్తుండగా విద్యుత్ షాక్ గురై గిరిజనుడు మృతి

విశాలాంధ్ర-చింతపల్లి : మండలంలోని, లంబ శింగి పంచాయతీ, చిన్నరాజుపాకలు గ్రామంలో జంగిల్ క్లియరెన్స్ చేస్తుండగా విద్యుత్ షాక్.కు గురై. రాజుబాబు అనే %భాు+% గిరిజనుడు మృతి చెందారు. స్థానిక లైనమెన్ %ాజ% తీసుకోకుండా విద్యుత్ నిలిపి వేసాము తుప్పలు నరకండి అని చెప్పడంతో రోజు కూలీ అయిన రాజుబాబు సహా ఇతరులు తుప్పలు నరకడం ప్రారంభించారు. మృతుడు రాజుబాబుని ఐరన్ నిచ్చెన సహాయంతో చెట్టు పైకి ఎక్కించి చెట్టుకొమ్మలు నరుకుతుండగా కొమ్మలు తీగలకి తగిలి ఐరన్ నిచ్చెనకి విద్యుత్ పాస్ అయ్యి ఒక్కసారిగా మంటలు వచ్చి కింద పడి ప్రాణాలు విడిచాడు. చెంతనే ఉన్న లైనమెన్ తప్పుదోవ పట్టించి విద్యుత్ ఆపకుండా ఆపానని చెప్పి పని చేయించడం వలనే ఇలా జరిగిందని మృతుని భార్య, పిల్లలు కన్నీరు మున్నీరు అవుతున్నారు. నిర్లక్ష్యం వహించిన విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోని మృతుని కుటు ంబానికి న్యాయం చేయాలని. మృతుని భార్య, ఇద్దరు ఆడపిల్లలు కోరుతు న్నారు. లేనిపక్షంలో కలెక్టర్ ను ఆశ్రయిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరిస్తున్నారు.

ఘనంగా ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు

విశాలాంధ్ర-బొబ్బిలి : విద్యార్థి ఉద్యమ రథసారథి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలు బొబ్బిలిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి రాము సమావేశాలు ప్రారంభ సూచిక జెండా ఎగరవేశారు. అనంతరం ప్రారంభమైన ప్లీనరీ సమావేశాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివిఆర్కే ఈశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యల మీద పోరాడే ఏకైక విద్యార్థి సంఘం భారత విద్యార్థి ఫెడరేషన్ అని కొనియాడారు. ఫోన్లకి బానిస అవుతున్న యువత ఉన్న ఈ రోజుల్లో ఇలా విద్యార్థుల సమస్యల కోసం పోరాడే ఎస్ఎఫ్ఐ వెనుక ఇంత మంది విద్యార్థులు సమావేశాలకు హాజరవడం రాబోయే పోరాటాలకు ఒక శుభసూచిక ఉంటుందని తెలిపారు. దేశంలో విద్యారంగాన్ని నాశనం చేసే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, తక్షణమే ఎస్ఎఫ్ఐ ప్రతిపాదించిన ఆల్టర్నేటివ్ ఎడ్యుకేషన్ పాలసి ని అమలు చేయాలని కోరారు. గత రాష్ట్ర ప్రభుత్వం చేసిన దుందుడుకు విధానాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం చేయకుండా విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. %చీజూ% పేరుతో మూసివేసిన పాఠశాలలు తెరిపించాలని ,డిగ్రీలో తీసుకువచ్చిన ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని ,ప్రభుత్వ కళాశాలలో ఆర్ట్స్ గ్రూప్ రద్దును ఆపాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి పి రమేష్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి రాము, సిహెచ్ వెంకటేషులు మాట్లాడుతూ రాబోయే ఆరు నెలల్లో జిల్లాలో విద్యారంగంపై దృష్టి సారించడానికి విద్యారంగంలో వచ్చిన సమస్యలపై పోరాటం చేయడానికి సమావేశాలను నిర్వహించుకుంటున్నామని జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన విద్యార్థులు ఈ ప్లీనరీ సమావేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే కాలంలో విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటం చేస్తారని తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు విద్యారంగంపై చిన్న చూపు చూడడం దారుణమని విమర్శించారు. సమావేశాలు సందర్భంగా డిగ్రీ ఆన్లైన్ అడ్మిషన్ విధానాన్ని రద్దు చేయాలని, 9 నెలలుగా బకాయిల్లో ఉన్న మెస్ చార్జీలు సంక్షేమ హాస్టల్లు కి విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న విద్యాదీవెనా , వసతి దీవెన నిధులు విడుదల చేయాలని , విజయనగరంలో మహిళా జూనియర్ కళాశాల నిర్మించాలని, బొబ్బిలిలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని , కార్పొరేట్ స్కూల్స్ కాలేజీల్లో ఫీజులు పుస్తకాలు నియంత్రణ చేయాలని , జిల్లాలో దారుణమైన పరిస్థితిలో ఉన్న సంక్షేమ హాస్టల్ బిల్డింగు వెంటనే మార్చాలని, బడి బస్సులు పునరుద్దరణ చేయాలని, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ నిర్మాణం రాజకీయాలు అతీతంగా త్వరితగతిన నిర్మించాలని ,విజయనగరం గజపతినగరం రాజాం డిగ్రీ కాలేజీలకు సొంత భవనాలు నిర్మించాలని, డ్రగ్స్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని, అమ్మాయిల హాస్టల్ లో శానిటరీ నాప్కిన్స్ ఉచితంగా ఇవ్వాలని పలు తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగింది. జిల్లా ప్లీనరీ సమావేశాల అధ్యక్ష వర్గంగా జిల్లా అధ్యక్షులు డి రాము ,ఉపాధ్యక్షులు జే రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు మణికుమార్, శిరీష వ్యవహరించారు. జిల్లా కార్యదర్శి వర్గం స్టీరింగ్ కమిటీగా వ్యవహరించింది.